మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# కేంద్ర ప్రభుత్వ పథకాలు సమర్ధంగా అమలు చేయాలి

- అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి
- అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టం చేయాలి
- ఎంపీ డీకే అరుణ
- దిశ సమావేశంలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలపై సమీక్ష
- పాల్గొన్న చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి,కలెక్టర్ కుష్బూ గుప్తా, అదనపుకలెక్టర్, మేయర్ మమత



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ చిత్రంలో చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అధికారులకు మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ ,పర్యవేక్షణ కమిటీ సమావేశం మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో దిశ కో చైర్ పర్సన్ చేవెళ్ల ఎం.పి.కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మేయర్ జి.మమత, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ నిధులు,రాష్ట్ర వాటా నిధులతో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా సంబంధిత శాఖల అధి కారులు బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ సమావేశం మూడు నెలలకొకసారి నిర్వహించి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులతో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి విజయవంతంగా అమలు చేసి ప్రజలకు

-మిగతా4లో..

## ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఎల్3 స్థాయి సమస్యలను పరిష్కరించాలి

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్28 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన ఎల్ 3 స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. పథకం అమలులో ఎదురవుతున్న అడ్డంకుల కారణంగా అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సాంకేతిక సమస్యలు, అర్హత నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, అకాల వర్షాలనుంచి దేవరకద్ర నియోజకవర్గం,కౌకుంట్ల మండలాల రైతులను రక్షించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరపాలని, అన్నీ కొనుగోలు కేంద్రాలకు అవసరమైనన్నీ లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎండలను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ ఖుష్బూ గుప్తా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, తదితరులు ఉన్నారు.

## నాకు కొల్లూరులో 100 కోట్లు కాదు..

- వంద రూపాయల ఆస్తి ఉన్న.. నేను స్వచ్ఛందంగా ప్రజల కోసం దానం చేస్తా : ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** నాకు కొల్లూరులో రూ.100 కోట్లు కాదు, రూ.100ల ఆస్తి ఉన్న నేను స్వచ్ఛందంగా ప్రజల కోసం దానం చేస్తానని ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలో నేను100 కోట్లు ఆస్తి సంపాదిస్తే మరి మీరుపదిసంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ లెక్కన ఎంత సంపాదించారో అర్థమవుతుంది ఆల వెంకటేశ్వర్ రెడ్డి. నేను ఉంటే నియోజకవర్గంలో ప్రజల మధ్యలో ఉంటాను, లేదంటే సెక్రటేరియట్‌లో ఉంటా...ఎందుకంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని అభివృద్ధి సంక్షేమ పనులు సజావుగా సాగాలని. రాజీనామా ప్రస్తావన ఎందుకు వచ్చింది అలా.. దేవరకద్ర ప్రజలు 5నుండి10 ఏళ్ళు రాజ్యాంగ బద్ధంగా పాలించ మని అవకాశమిచ్చారు. రెండేళ్లకు, 2 1/2 ఏళ్లకు రాజీనామాలు చేయమని కాదు. అయినా ఎక్కడా నేను రాజీనామా చేస్తాఅని చెప్పలేదు.ఎన్నికలు ఎప్పుడువచ్చినా రెండోసారి ఎమ్మెల్యేగా నేనేగెలు స్తా అని అప్పుడు చెప్పాను, ఇప్పుడు చెప్తున్నా. మరో ఏడున్నర సంవత్సరాల తర్వాత చూద్దామన్నారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా ప్రణాళిక రచించుకుని ముందుకు పోతున్నానని అన్నారు.అందులో ముఖ్యంగా భవిష్యత్తులో యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించి, వారికి మంచి భవిష్యత్తు అందించాలన్నదే నా తాపత్రయం. దానికోసం అనునిత్యం ప్రజలతోనే ఉంటూ పనిచేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# అసామాన్యుడు

- హంగు ఆర్భాటం లేదు..
- విభేదాలు భేషజాలకు తావు లేదు
- సన్మానాలు, శాలువాలకు దూరం
- చదువుకునే పిల్లలంటే ప్రాణం..
- విద్యకు మొదటి ప్రాధాన్యం
- తనదైన మార్క్ పాలన



రాజకీయాల్లో అధికార హోదా, దర్పాలు కాకుండా, ప్రజల్లో ఒకరిగా, అతి సామాన్యుడిగా జీవించే నేతలు, అధికారులు అరుదుగా కనిపిస్తుంటారు. అవినీతికి దూరంగా, నిస్వార్థ సేవను లక్ష్యంగా చేసుకుని సామాన్యుడిలా బతికే నాయకులను ప్రజలు "కామన్ మ్యాన్"గా పిలుస్తారు. అలాంటి కోవలోకి మన మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వస్తారని చెప్పవచ్చు. కాన్వాయ్ ని కూడా వద్దనుకొని, ప్రభుత్వం కట్టించిన క్యాంపు కార్యాలయం నుంచి పరిపాలన సాగిస్తూ, అక్కడే నిద్రిస్తూ, తనను కలవడానికి వచ్చేవారు శాలువాలు సన్మానాలు చేయొద్దని, పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు పెన్నులు ఇవ్వాలంటూ చెప్పే నాయకులు ఎంతమంది ఉంటారు..

మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఒక ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో ఏపీజే అబ్దుల్ కలాం ఎప్పుడూ చెప్పేవారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తీరు ఆదర్శప్రాయం. యెన్నం శ్రీనివాస్ రెడ్డిని చూసే" అబ్దుల్ కలాం చేంజ్ ది మేనిఫెస్టో " పుస్తకం రాశారేమో..

సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

4

### రెండు ఏండ్లు..2000 కోట్లు..

- మహబూబ్ నగర్ శాసనసభ్యుడిగా గెలుపొందిన అనంతరం రెండేళ్లలోనే 2వేల కోట్ల రూపాయలను మహబూబ్నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి తీసుకురావడం సామాన్యమైన విషయం కాదు. అసాధ్యం అనుకున్న ట్రిపుల్ ఐటి కళాశాలను రూపాయలు 600 కోట్లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.
- రానున్న 20 ఏళ్లకు అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 600 కోట్లు మంజూరు చేయించారు.
- రూపాయలు 30 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నూతన భవనాలకు నిర్మాణం
- రూపాయలు 17 కోట్లతో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం నిర్మాణం
- రూ. 40 కోట్లతో ప్రభుత్వ కళాశాలలు హాస్టల్లో భవన నిర్మాణాలు
- రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్
- రూ. 300 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం
- రూ. 220 కోట్లతో వాటర్ సప్లై పనులు
- రూ. 150 కోట్లతో మహబూబ్నగర్ పట్టణంలో పార్కులు, సీసీ రోడ్లు షెడ్లు కమ్యూనిటీ భవనాల నిర్మాణం. ఇందులో కొన్ని పనులు ఇప్పటికే పూర్తికాక మరికొన్ని పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి.



# పెళ్లింట విషాదం

- పెళ్లి భాజాలు మోగాల్సిన ఇంట్లో చావు భాజాలు
- పెళ్లి కుమారుడు ఆత్మహత్య
- ధన్వాడలో ఘటన



**ధన్వాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పెళ్లి సందడి నడుమ సంతోషంగా కళకళలాడాల్సిన ఓ ఇల్లు ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. పెళ్లి భాజాలు మోగాల్సిన వేళ చావు భాజాలు మోగిన ఈ హృదయ విదారక సంఘటన ధన్వాడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ధన్వాడలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న రాజోలి మల్లేష్ (21) సోమవారం అర్ధరాత్రి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లేష్‌కు బుధవారం పెళ్లి జరగాల్సి ఉండగా, కుటుంబంలో పెళ్లి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. బంధువులు, స్నేహితులు ఇంటికి చేరుకుని పెళ్లి సంబరాలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకోవడం అందరినీ షాక్‌కు గురిచేసింది. మంగళవారం పెళ్లికూతురిని తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్న కుటుంబంలో, ఇలాంటి ఘటన జరగడంతో ఒక్కసారిగా ఆనందం కన్నీళ్లలో కలిసిపోయింది. పెండ్లి పందిరి వేయాల్సిన ఇంట్లో మృతదేహం చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో మొత్తం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పెళ్లి సంబరాల కోసం వచ్చిన బంధువులు కూడా షాక్‌కు గురై, ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయమై ఏఎస్ఐ ఖలీల్ మాట్లాడుతూ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నామని చెప్పారు.

## ఖాజీపూర్ శివారులో వ్యక్తి దారుణ హత్య

3

## పెన్షన్ పరేషాన్

- ధన్వాడ పోస్టాఫీస్ ఎదుట బైఠాయించిన వృద్ధులు
- నగదు లేక ఆలస్యమైందంటున్న అధికారులు
- సీఐ హామీతో ఆందోళన విరమణ

3



వృద్ధులకు నచ్చచెబుతున్న సీఐ భగవంత్‌రెడ్డి

## స్వచ్ఛభారత్ పక్కదారి

- కమిషనర్ ఆదేశాలు భేఖాతార్
- నిధుల్లో కార్యదర్శుల చేతివాటం..
- మండల అధికారుల అండదండలపై అనుమానం

3

## రెండు వారాలుగా వడ్లు కొంటలేరు..

- రైతుల ఇబ్బందులను పట్టించుకోరా
- రెండేళ్లు ఆగండి మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** పదిహేను రోజుల నుంచి కొనుగోలు సెంటర్‌కి వడ్లు తీసుకొస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకూ ఒక్క గింజ కూడా కొన్న పాపాన పోలేదని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమావేశ మయ్యారు. రైతు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎస్ఐఆర్ సర్వే సమయంలో బిఎల్ఏలు ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాలపై మాట్లాడారు. రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయమని నేరుగా చెప్పకుండా ప్రైవేట్ వ్యక్తులకు రైతులు అమ్మకం చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయన్నారు. వడ్లు కొంటే మద్దతుధర ఇవ్వాలి, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం కొనడం లేదని ఆరోపించారు. దళారులకు అప్పగిస్తే వాళ్ళు కమీషన్ ఇస్తారు అందుకే వదిలేశారు.రైతులు రూ.300 నుంచి800 వరకు తక్కువ ధరకు వడ్లు ప్రైవేట్ వాళ్లకు అమ్మకం చేస్తున్నారు. వానకు తడిసి ఎండకు ఎండి రైతన్నకు చివరకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇంత దరిద్రపు పాలన ఎప్పుడు లేదన్నారు.రెండేళ్లు ఆగండి మళ్ళీ మన బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉన్న సమయంలో సమయానికి రైతుబంధు, పంటలు కోతకంటే ముందే వడ్ల కొనుగోలు కేంద్రాలు,నాణ్యమైన కరెంటు,యూరియా రైతులకు అందుబాటులో పెట్టారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో రైతులు వ్యవసాయం వదిలేసే పరిస్థితికి తీసుకువచ్చారన్నారు.ఎస్ఐఆర్ ఇతర రాష్ట్రాల్లో లక్షల్లో ఓట్లు తొలగించారు. కాబట్టి ఎస్ఐఆర్ విషయంలో గ్రామ గ్రామాన బీఆర్ఎస్ నాయకులందరూ క్రియాశీలకంగా, అప్రమత్తంగా ఉండాలన్నారు.సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

# రోడ్డెక్కిన రైతన్నలు

- వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఆత్మకూరులో రైతుల రాస్తారోకో
- అధికారులతో రైతుల వాగ్వివాదం



గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు



పోలీసులతో వాగ్వాదానికి దిగిన మహిళా రైతు

**ఆత్మకూర్ ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మంగళవారం మధ్యాహ్నం మండు టెండలో రైతులు వరి ధాన్యం కొనుగోలు చేయా లంటూ రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం ఆగమేఘాల మీద గత పది రోజుల కిందట మార్కెట్ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ నేటి వరకు కనీసం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేసారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటి వరకు గన్ని బ్యాగులు అందుబాటులో లేకపోవడం చేత కొనుగోలు ప్రారంభించలేకపోతున్నామంటూ అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలో రైతులు రాస్తారోకో నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమంటూ పలువురు ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ జేకే మోహన్ మరియు ఎస్సై జయన్న తదితరులు రైతుల వద్దకు చేరుకొని త్వరలోనే కొనుగోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ రైతులు మాత్రం తమకు జిల్లా కలెక్టర్ లేదా రాష్ట్ర మంత్రి వాకి శ్రీహరి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఇప్పటికే గడచిన 15 రోజులుగా వరి ధాన్యాన్ని మార్కెట్ కార్యాలయంలో కుప్పలుగా పోసి ప్రతినిత్యం కాపలా కాయలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ చివరినాటికి కొనుగోలు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ మే మాసం ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు కేవలం కొనుగోలు కేంద్రాలకే పరిమితం కావడం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనమని మండలంలోని జూరాల మరియు మోట్లంపల్లి గుంటుపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. 24 గంటల్లోగా కొనుగోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ జెకే మోహన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

- మక్కలను ప్రభుత్వమే కొనాలి
- మార్కెట్‌లో 20రోజులు మక్కలకు రైతులే కాపలా
- గన్నీ బ్యాగులు లేవు.. సంచులు కుట్టడానికి సుత్తిలి కూడా లేదు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జడ్చర్ల మార్కెట్ యార్డ్ ఎదురుగా ప్రధాన రహదారిపై రాస్తారోకో

**జడ్చర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మక్క రైతుల తిప్పలు తప్పడం లేదని, రైతులు పంట పండించడానికి కాదు నేడు అమ్ముకునేందుకు కూడా అవస్థలు పడుతున్నారని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మక్కల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందున మక్క రైతులకు మద్దతుగా రాస్తారోకో చేపట్టారు.పండించడానికే కాదుఅమ్ముకునేందుకు అవస్థలు పడుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో వారాలుతరబడి నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం రాత్రి పగలు కష్టం చేసి సరిపడా యూరియా లేక, పండించిన మక్కలు అమ్ముకుందామని జడ్చర్ల పత్తి మార్కెట్ దగ్గరకు తీసుకురావడం జరిగిందని, రైతులు సంచులు లేక కూపన్ల కోసం సుత్తిలి తాడు కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొనుగోలు చేసిన మక్కలను రవాణా చేయకపోవడం వల్ల గత నెల రోజుల నుండి రైతులుభార్య పిల్లలను వదలి రాత్రి వేళల్లో తిండి నీళ్ల లేకమార్కెట్‌లో కాపలా కారుగా(వాచ్‌మెన్) మాదిరిగా కాపలా కాయడం జరుగుతుంది.

ఇందుకు నిరసనగా కాటన్ మార్కెట్ కల్వకుర్తి రోడ్డుపై రైతులకున్యాయం చేయాలని,మక్కలను వెంటనే కొనుగోలు చేయాలని, గన్నీ బ్యాగులను సకాలంలో అందజేయాలని డిమాండ్ చేశారు. కొనుగులు చేసిన మక్కలను వెంటనే రవాణాచేయాలని రెండుగంటల పాటుబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లోరైతులురాస్తారోకో చేశారు. సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్, మాజీ ముడాడైరెక్టర్ ఇంతియాజ్‌ఖాన్, పార్టీసీనియర్ నాయకుడు నాగిరెడ్డి,ఆర్.శ్రీధర్‌రెడ్డి, కరాటే శ్రీను, బీజేపీ పార్టీ నాయకుడురమేష్‌జి వివిధగ్రామాలరైతులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

## పొరపాట్లు జరగకుండా జనగణన నిర్వహించాలి

**ఉప్పునుంతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** జనగణనలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని మండల తహశీల్దార్ అద్దంకి సునీత సూచించారు. భారతదేశ జన గణన సేకరణ 2027లో భాగంగా మొదటి విడత మే11నుంచి జూన్ 9వరకు నిర్వహించబోయే కార్యక్రమానికి సంబంధించి నియమితులైన ఉప్పునుంతల మండల ఎన్యూమ రేటర్లకు, సూపర్‌వైజర్లకు మొదటి విడత శిక్షణ స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. ఈశిక్షణలో భాగంగా రెండో రోజైన మంగళవారం తహసీల్దార్ అద్దంకి సునీత,మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ సందర్శించి శిక్షణను పర్యవేక్షించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి సంబంధించిన గణాంకాల సేకరణలో ఎన్యూమరేటర్ల పాత్ర కీలకమని,ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న సాంకేతిక అంశాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలుచేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని అధికారులకు, ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.ఈశిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు అజ్మతుల్లా,ఇబ్రహీం, హౌస్ లిస్టింగ్ ( హెచ్ఎల్ఓ) ప్రక్రియపై సిబ్బందికి లోతైన అవగాహన కల్పించారు.ఎస్ఓ సాయి మొబైల్ యాప్ ద్వారా వివరాల నమోదు, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ లో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యూమ రేటర్లు పాల్గొన్నారు.



ఎన్యూమ రేటర్లకు అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్లు

## శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆర్థికసాయం

**ఉప్పునుంతల,ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 6 రోజులుగా సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ క్యాంపును సందర్శించి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నెలరోజుల పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కావలసిన సదుపాయాలు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడుతూ శిక్షణా సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన పిఇటి రమేష్ దృష్టికి తీసుకురావాలని సర్పంచు సూచించారు. శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు సమస్యలు ఏర్పడితే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం క్రీడాకారులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్,పిఇటి రమేష్, గ్రామ వార్డు సభ్యులు సుంకర మౌనిక నాగరాజు, బూరం నరేష్, గ్రామ యువకులు బూషిరాజు జంగయ్య, నాగార్జున గౌడ్, గంట నరేష్, బూరం సాయి, శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు ఆర్థిక సహాయం,
పండ్లు పంపిణి చేస్తున్న సర్పంచు చింతోజు వెంకటేష్

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దమందడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలంలోని వరి ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వనపర్తి కాంగ్రెస్ పార్టీ జర్నర్ సెక్రెటరీ ఐ.సత్య రెడ్డి తెలిపారు.మండలం నుండి మణిగిల్ల, అమ్మపల్లి,అల్వాల,చిన్నమందడి, జంగమయ్యపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే తూకాలు వేసి వరిధాన్యం కొనుగోలు చేయాలని వారు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు కొమ్ము వెంకటస్వామి, రమేష్ గౌడ్, ఏపీఎం సక్రు నాయక్, రాణి,బాలశివుడు,రాంబాబు,సర్పంచులు గౌని మాధవి, వెంకటేశ్వర్ రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, స్వరూప వెంకట్ స్వామి, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వైస్ చైర్మన్

## నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**వంగూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం 29 నుండి శనివారం 2వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త చిల్కేశ్వరం రాజన్న స్వామి తెలిపారు. 29 బుధవారం ఉదయం 6.30గంటలకు అఖండ దీపారాధన, గణపతి పూజ స్వస్తి వాచనం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అభిషేకం 9.11 నిమిషాలకు భగవత్ గీత విష్ణు సహస్ర పారాయణం అష్టాక్షరి మంత్రం మధ్యాహ్నం మంత్రపుష్పం తీర్థ ప్రసాదం, రాత్రికి భోజన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. రాత్రి 8 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి గంగస్నానం,30గురువారం ఉదయం 9:30 నిమిషాలకు అభిషేకం రాత్రి 8 గంటలకు నరసింహ జననం, డోలారోహణం, మంత్రపుష్ప తీర్థ ప్రసాదం, 9:31 నిమిషాలకు రాత్రికి భజన కార్యక్రమాలు కొనసాగుతాయి. 1 శుక్రవారం ఉదయం 11:30 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదం, సాయంత్రం 6:30 నిమిషాలకు గరుడోత్సవ కార్యక్రమాలు, 2వ తేదీ శనివారం తెల్లవారుజామున 4:45 నిమిషాలకు రథోత్సవం, తీర్థ ప్రసాదం మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి
మూల విరాట్

## కారు-బొలెరో వాహనం ఢీ వ్యక్తి మృతి

**వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల పెద్దాపూర్ గ్రామ సమీపంలోని గోదాం దగ్గర సోమవారం మధ్య రాత్రి కారు-బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కోట్రతండా కు చెందిన విస్లావత్ శాంతి బొలెరో వాహనంలో మామిడికాయలు నింపుకొని హైదరాబాదు మార్కెట్‌కు వెళ్తుండగా హైదరాబాదు నుండి వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొనడంతో బొలెరో వాహనంలో ఉన్న శాంతితో పాటు డ్రైవర్‌కు గాయాలు కాగా కారులో ప్రయాణిస్తున్న నిజాంబాద్ జిల్లా చక్రంపల్లి మండలం చింతలూరు గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు పుప్పాల ప్రశాంత్, పుప్పాల చిన్న గంగారం కారులో వస్తుండగా బొలెరో వాహనం ఢీకొనడంతో తండ్రి చిన్న గంగారం 55 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ శ్రీనివాసులు చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొలెరోలో ప్రయాణించిన కోట్ర తండాకు చెందిన విస్లావత్ శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## పెట్రోల్ కొరతతో ఇబ్బందులు

### - బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు

**ధన్వాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో పెట్రోల్ కొరత కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్ది రోజులుగా పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇంధనం కోసం తిరుగుతూ అవస్థలు పడుతున్నారు. మంగళవారం ఉదయం భారత్ పెట్రోల్ బంక్‌కు పెట్రోల్ సరఫరా రావడంతో వాహనదారులు ఒక్కసారిగా అక్కడికి చేరుకున్నారు. బంక్ వద్ద పెద్ద ఎత్తున వాహనాలు బారులు తీరడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.పెట్రోల్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఉదయం నుంచే లైన్లో నిలబడి ఇంధనం పొందేందుకు ప్రయత్నించారు. స్థానికులు మాట్లాడుతూ తరచూ ఇలాంటి కొరతలు రావడం వల్ల రోజువారీ పనులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఉద్యోగాలకు వెళ్లేవారు, రైతులు, వ్యాపారులు ఇంధనం లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.పెట్రోల్ సరఫరా నిరంతరం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎట్రోల్ బంక్ ముందు బారులు తీరిన వాహనాలు

## డ్రగ్స్ నిర్మూలన, అందరి బాధ్యత..

**వనపర్తి డిసీఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్**
**యువతను పట్టిపీడిస్తున్న**
**డ్రగ్స్ మహమ్మారిపై అప్రమత్తం కావాలి**
**విద్యార్థుల భద్రతకు అవగాహనే ప్రధాన రక్షణ మార్గం**
**బాలల భద్రత, మాదకద్రవ్యాల**
**వ్యతిరేక వారోత్సవాల్లో 2వ రోజు కార్యక్రమం**
**నర్సింగ్ విద్యార్థులకు లింగ**
**సమానత్వం, సమ్మతి, సైబర్ నేరాలపై అవగాహన**

**వనపర్తి,ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** బాలల భద్రతను పర్యవేక్షించడం, వ్యసనాలకు అలవాటుపడ్డ వారిలో మార్పు తేవడం, నేటి యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని జిల్లా నుండి పారదోలడమే ముఖ్య ఉద్దేశమని వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న ఆరు రోజుల బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులకు భరోసా, ఎహెచ్‌టియు, షీటీమ్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని లింగ సమానత్వం,సమ్మతి, సైబర్ నేరాలు, యవ్వన దశలో యువతలో సురక్షిత ప్రవర్తన సమస్యలు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసే విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన హక్కులు, బాధ్యతలు తెలుసుకొని సురక్షితంగా ఉండటం చాలా అవసరం. సమాజంలో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకుని, సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని లింగ సమానత్వం ప్రతి ఒక్కరి బాధ్యత. అమ్మాయిల పట్ల గౌరవం, సమ్మతి పట్ల అవగాహన ఉండటం సమాజాన్ని మరింత సురక్షితంగా మారుస్తుందని ఏ సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలి. మీ భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందడంతో పాటు, సురక్షిత సమాజ నిర్మాణంలో యువత పాత్రను మరింత బలపరిచే దిశగా ముందడుగు వేయాలని మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా యువత ఉజ్వలమైన భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌టియు, ఎస్సై అంజద్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భరోసా కోఆర్డినేటర్, శిరీష, షీ టీం సిబ్బంది, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కేజీ రామచంద్రారెడ్డి**

**అమరచింత ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కేజీ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో సిపిఎంఎల్ మాస్ లైన్ మహబూబ్నగర్ ఉమ్మడిజిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కులాన్ని, మతాన్ని పోషించి రాజకీయాలకు అంట కడుతున్నారని ఆయన అన్నారు. దేశంలో ఉన్న పేదల సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం జరుగుతుందని అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్ వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ఏడాదికి కోటి ఉద్యోగాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అనేక వాగ్దానాలు చేసిన అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు 2500 ఇస్తామని వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పెంచుతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ, సిపిఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్, వెంకటేష్, హనుమంతు, సాంబశివుడు, కే రాజన్న, ప్రసాద్, గణేష్, మస్ల మని తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కేజీ రామచంద్రారెడ్డి

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వపు విద్యార్థులు

**లింగాల,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** మృతి చెందిన బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచారు పూర్వపు విద్యార్థులు. వివరాలలోకి వెళితే లింగాల మండల కేంద్రానికి చెందిన నల్లగొండ శేఖర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబానికి ఆధారంగా ఉన్న శేఖర్ మృతి చెందడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన 1991 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు స్నేహితుల కుటుంబానికి అండగా నిలవాలని పూనుకున్నారు. పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి తోడుగా నిలవాలని సంకల్పించి రూ. 20 వేలను సేకరించి ఆర్థిక సహాయంగా అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సహాయాన్ని శేఖర్ భార్య సుమలత, కుమార్తె చైత్ర లకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు శేఖర్‌తో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి ఎప్పుడూ తమ అండదండలు ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 1991 బ్యాచ్‌కు చెందిన మిత్రులు విజయలక్ష్మి, నసీర్ ఖాన్ ఖలీద్, శ్రీను, (బడా )హాసన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు. స్నేహబంధాన్ని నిలబెట్టుకుంటూ కష్టాలలో ఉన్న పూర్వపు విద్యార్థుల కుటుంబాలకు సామాజిక సేవా దృక్పథంతో తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేస్తూ మానవత్వాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని స్థానికులు ప్రశంసించారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులు

## సంప్రదాయ కోర్సులతో పాటు సాంకేతిక వృత్తి విద్యపై అవగాహన

**నారాయణపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట ఉపాధి హామీ కలిగించే సాంకేతిక విద్యను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చేనేత, జౌళి శాఖ అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అభివృద్ధి అధికారి బి. రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడారు. పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు సంప్రదాయ కోర్సులతో పాటు సాంకేతిక వృత్తి విద్యపై దృష్టి సారించాలని సూచించారు. 2026-27 విద్యాసంవత్సరానికి డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సు ప్రత్యేకతలను వివరించారు. ఈ కోర్సు ద్వారా 100 శాతం ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.2,500 స్టైఫండ్, చేనేత కుటుంబాలకు చెందిన వారికి అదనంగా రూ.5,000 స్టైఫండ్ అందిస్తోందని చెప్పారు. ఏడాదికి కేవలం రూ.4,250 ఫీజుతో నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం ఉందన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి వస్త్ర పరిశ్రమల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రవేశానికి కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణతగా నిర్ణయించగా 60సీట్లు మెరిట్‌ఆధారంగా భర్తీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేనేత సంఘాల ప్రతినిధులు, ఐఐహెచ్‌టి సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చేనేతపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సీహెచ్.ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, తేమ శాతం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన తేలికపాటి వర్షానికి ధాన్యం తడిసిందా అని ఆరా తీశారు.ధాన్యం సేకరణకు అవసరమైన తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అవసరమైన సామగ్రి కోసం ఇండెంట్లు పెట్టి వెంటనే తెప్పించుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి వారు కేంద్రానికి ఎప్పుడు వచ్చారు, ఎన్ని బస్తాలు తీసుకువచ్చారో తెలుసుకున్నారు. సన్న రకం,దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు పంపాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, సింగిల్ విండో కార్యాలయ సీఈఓ పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## స్టేట్ ర్యాంక్ విద్యార్థినిని అభినందించిన మాజీ మంత్రి



విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణానికి చెందిన కె.భవిత ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ బై.పి.సి గ్రూపులో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం గర్వకారణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. మంగళవారం విద్యార్థినిని స్వగృహంలో సన్మానించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతి ప్రేమ్‌నాథ్ రెడ్డి, శ్రీకర్, మంద రాము, తోట శీను, వంశీ రాహుల్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**రేవల్లి,ఏప్రిల్28 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్.డి.రిజ్వానా బేగంకు ఎమ్మెల్యే మేఘారెడ్డి రూ.3, 60,000ల ఎల్ఓసి మంజూరు చేశారు. ఎల్ఓసిని మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డి రిజ్వాన కుటుంబ సభ్యులైన జలీల్, ఖాజాలకు అందజేశారు. కష్టాలలో ఆదుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి తలుపునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఎక్కే వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే
మెగారెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డి

## నేడు ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025,26 కోరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు బుధవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వరుణ్ తేజ తెలిపారు. ఎస్‌బిఐఐ అచ్చంపేట బ్రాంచ్,టిజిఆర్‌బి ఉప్పునుంతల,టిజి ఆర్ బి వెల్టూరు, పిజి ఆర్ బి తుమ్మెన్ పేట బ్రాంచ్ పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వరుణ్ తేజ వివరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ తండ్రి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కర్నే లక్ష్మీనారాయణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నే లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ బరిగెల శ్రీకాంత్,ఉపసర్పంచ్ రేణయ్యలు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వార్డు సభ్యులు, నాయకులు నందమాచారి, తిరుపతయ్య, శ్రీను, నిరంజన్, యాదవరెడ్డి, రాఘవ రెడ్డి, భీమయ్య, నాగేష్, వంగూర్ శేఖర్,బ గోడ శేఖర్, అశోక్, పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎస్సీ యాక్షన్
## ప్లాన్ లబ్ధిదారుల ఎంపిక

వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30 నిమిషాలకు 2025-26 పథకాల కింద దరఖాస్తు చేసిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవపత్రం,ఆధాయ పత్రం, బ్యాంక్ పాస్ బుక్, ఓబిఎంఎంఎస్ దరఖాస్తు కాపీ ఇతర సంబంధించిన జిరాక్స్ పత్రాలను తీసుకొని రావాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చికిత్స పొందుతున్న
## వ్యక్తికి ఆర్థికసాయం




ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సామ మహేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ నాగులు నాయక్ చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలుయాదవ్, గణేష్, రాజు, గిరితో పాటు తదితరులు ఉన్నారు.

## కానిస్టేబుల్ కుమార్తె ప్రతిభకు ఎస్పీ అభినందనలు

**నారాయణపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ వి. రాఘవేందర్ కుమార్తె వి.నవ్య ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా ఆమె జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డా.వినీత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుంది. నవ్య విజయాన్ని అభినందించిన ఎస్పీ ఆమె కృషి, పట్టుదల ప్రశంసనీయమని తెలిపారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగి మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లల విజయానికి ఎంతో కీలకమని పేర్కొంటూ, కానిస్టేబుల్ రాఘవేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తన కుమార్తెకు ఉన్నత విద్య అందించేలా మరింత ప్రోత్సహించాలని సూచించారు. నవ్య సాధించిన ఈ విజయం పోలీసు శాఖకు గర్వకారణమని ఎస్పీ అన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచేలా విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఎస్పీ రాజేష్ మీనా, కానిస్టేబుల్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


కానిస్టేబుల్ కూతురును సన్మానించిన ఎస్పీ డా. వినీత్

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌పై అవగాహన

**మక్తల్ టౌన్, 28 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణం ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్న పిల్లలు 18 సంవత్సరాల వరకు ఎలాంటి వాహనాలు నడపరాదని, పెద్దవారు రోడ్డుపై బండి నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని, ఎడమవైపు వాహనాలు నడపాలని ఈ సందర్భంగా తెలిపారు. వాసవి క్లబ్ పెద్దలు మాట్లాడుతూ మీ ఇంట్లో పెద్దవారికి కూడా ఈ ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలపాలని, వారు పాటించడం వల్ల ఇంటికి సురక్షితంగా చేరుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, వాసవి క్లబ్ మాజీ ప్రెసిడెంట్లు బిలకంటి నరసయ్య, కల్వ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, పీఈటి రూప, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## భక్తిశ్రద్ధలతో కర్రెమ్మ చెంచమ్మ జాతర మహోత్సవం

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని కేశవ్ నగర్‌లో వెలసిన కర్రెమ్మ కెంచమ్మ జాతర మహోత్సవ సందర్భంగా మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆయనకు వార్డు కౌన్సిలర్ కర్రె మహేష్ శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ కర్రెమ్మ, కెంచమ్మ అమ్మవారు ఈ వీధి ప్రజలను చల్లగా చూడాలని వారి అభివృద్ధికి ఆశీర్వదించాలని ప్రత్యేకంగా కోరినట్లు ఆయన తెలిపారు. పురాతన కాలంనుంచి ఆచారంగా వస్తున్నటువంటి ఈ ఉత్సవాలను నిర్వహించడం పట్ల ఆ వీధి ప్రజలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్, బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు జగ్గలి రాములు, ఎరుకలి మొగిలప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లిగండ్ల బాలప్ప, కథలప్ప, కృష్ణ, రాములు, భీమేష్, కాంగ్రెస్ నాయకులు కర్రె కృష్ణ, జుట్ల అంజప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


జాతర మహోత్సవంలో పాల్గొన్న పి.నరసింహ గౌడ్

## నిరంతర విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**- టిజిఎస్ పిడిసిఎల్ సిఎండి జితేశ్ వి పాటిల్**

**కల్వకుర్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18 వేల మెగా విద్యుత్ అవసరం ఉన్నపటికీ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టిజిఎస్ పిడిసిఎల్ సిఎండి జితేశ్ వి పాటిల్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో మాట్లాడుతూ వర్షాకాలం, ఈదరు గాలులు, వర్షంతో స్వల్ప విద్యుత్ అంతరాయం కలగవచ్చు తప్ప నిరంతరం కోతలు లేని విద్యుత్ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కోతలు లేని విద్యుత్ అందించడం లక్ష్యమని కోతలు లేకుండా సిబ్బందితో ముందుగా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. అదే విధంగా కల్వకుర్తి మున్సిపాలిటితో పలు చోట్ల ఉన్న సమస్యలపై వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ అందించారు. సమస్యలు ఉన్న చోట వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేసానతనని సీఎండీ. జితేశ్ వి తెలిపారు. ఆయన వెంట జిల్లా అధికారులు, స్థానిక ఎడి, ఎఈ సిబ్బంది తదితరులు ఉన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## మహిళా పెట్రోల్ బంక్ నిర్వహణ భేష్ : కలెక్టర్

**నారాయణపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా పెట్రోల్ బంక్ రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చుకుందని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా సమాఖ్య ఈసీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా పెట్రోల్ బంక్ లాభాల బాటలో నడుస్తుండటం ఆనందకరమని పేర్కొన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా ఉన్న సమయంలో ఈ బంక్‌పై పాజిటివ్ కథనాలు ప్రచురింపజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన తర్వాత ఇలాంటి విజయవంతమైన నమూనాలను మరింత విస్తరించాలని సంకల్పం వ్యక్తం చేశారు. కొత్త ఆలోచనలతో మహిళలకు ఉపాధి కల్పించే మరిన్ని వ్యాపారాలను ప్రారంభించాలని సూచించారు. సమావేశంలో గత నెల పనితీరు, ఎస్‌హెచ్‌జీల కార్యకలాపాలు, జిల్లాసమాఖ్యవ్యవహారాలు, పెట్రోల్‌బంక్ లావాదేవీలపై సమీక్ష నిర్వహించారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధివంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మొగులప్ప, సెర్ఫ్ పీఎం బాలస్వామి, డీపీఎం గోవింద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి సుజాత, కోశాధికారి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

## వరి ధ్యానం కొనుగోలు వేగంగా చేయాలి

**మదనాపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి రైతులకు వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం మదనాపురం మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని వ్యవసాయ పొలాల వద్దనే ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగ్స్, తేమ శాతాన్ని పరిశీలించే పరికరాలు, అకాల వర్షానికి రైతులకు అందుబాటులో పాలిథిన్ కవర్లు, రైతులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఐకెపి అధికారులను ఆదేశించారు, పిఏసిఎస్, సిఈవోలు, ఏపిఎమ్ ,రైస్ మిల్లులు యజమానులు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌ను, లారీల గురించి అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, సర్పంచ్ శారద రామకృష్ణ, మండల సమన్వయ అధ్యక్షుడు మహేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస రెడ్డి, చర్లపల్లి శేఖర్ రెడ్డి, అంజద్ అలీ, కోటేశ్, రంగన్న, ఐకెపి అధికారులు, మహిళా సంఘాల తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

# పెన్షన్ పరేషాన్..


రోడ్డుపై నిరసన చేస్తున్న వృద్ధులతో సిఐ భగవంతు రెడ్డి

- పోస్టాఫీస్ ఎదుట బైఠాయించిన వృద్ధులు
- నగదు లభ్యత లేక ఆలస్యమైందని అధికారుల వివరణ
- చివరికి రోడ్డుపై నిరసనకు దిగిన బాధితులు
- సీఐ హామీతో ఆందోళన విరమణ
- మూడు రోజుల్లో పెన్షన్లు చెల్లిస్తామని భరోసా

**ధన్వాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పెన్షన్ డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, వికలాంగులు చివరకు రోడ్డెక్కారు. ధన్వాడ మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నాకు దిగడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా పోస్టాఫీస్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ పెన్షన్ నగదు అందకపోవడంతో బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు రేపు రండి, ఎల్లుండి రండి" అని అధికారులు చెప్పడంతో విసిగిపోయిన వృద్ధులు రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో రోడ్డుపై కూర్చోవడంతో ఆ మార్గంలో వాహన రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, అక్కడి నుంచి వెళ్తున్న మరికల్ సిఐ భగవంతు రెడ్డి పరిస్థితిని గమనించిన వెంటనే స్పందించారు. సీఐ నిరసనకారుల వద్దకు చేరుకుని వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. అనంతరం పోస్టాఫీస్ మేనేజర్‌ను పరిస్థితిపై వివరణ కోరారు. నగదు లభ్యతలో తలెత్తిన సమస్యల కారణంగా పెన్షన్ చెల్లింపులు ఆలస్యమయ్యాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఐ, వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు రోజుల్లోగా అన్ని పెన్షన్ చెల్లింపులు పూర్తి చేస్తామని పోస్టాఫీస్ అధికారులు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. సీఐ ఇచ్చిన హామీపై విశ్వాసం వ్యక్తం చేసిన నిరసనకారులు తమ ఆందోళనను విరమించి శాంతియుతంగా అక్కడి నుంచి వెనుదిరిగారు.


పోస్టల్ మేనేజర్ తో మాట్లాడుతున్న సిఐ

### పనిచేసే స్థితి లేదు..



మా లాంటి వాళ్లకు ఈ పెన్షన్ ఒక్కటే ఆధారం. రోజూ పనిచేసే స్థితి లేదు.. వచ్చిన ఈ కొద్దిపాటి డబ్బులతోనే మా జీవితం సాగు తుంది. మూడు రోజులుగా పోస్టాఫీస్ చుట్టూ తిరుగుతున్నాం.. రేపు రండి, ఎల్లుండి రండి అంటున్నారు కానీ డబ్బులు మాత్రం ఇవ్వడం లేదు. ఇంట్లో ఖర్చులు, మందులు అన్నీ ఆగిపోయాయి. ఒక రోజు ఆలస్యం అయినా మాకు చాలా పెద్ద ఇబ్బంది.. రోజులు గడవడం చాలా కష్టమవుతుంది.

**గోపాల్, దివ్యాంగుడు**

### మాకు ఈ పెన్షన్ ఒక్కటే ఆధారం..



నెలంతా దాని మీదే గడుపుతాం. ఈ వయసులో పని చేయలేం, సంపాదించలేం. నెల గడిచాక హాస్పిటల్‌కి వెళ్లాలన్నా, మందులు తెచ్చుకోవాలన్నా ఈ డబ్బులే ఆశ. కానీ ఈసారి నెల దాటిపోయి నా పెన్షన్ రాకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. ఇంట్లో ఖర్చులు ఆగిపోయాయి.. మందులు కొనలేక ఆరోగ్యం కూడా క్షీణి స్తోంది. మూడు రోజులుగా పోస్టాఫీస్ చుట్టూ తిరిగాం.. ప్రతి రోజు రేపు రండి అంటున్నారు కానీ డబ్బులు మాత్రం ఇవ్వడం లేదు. చేతిలో రూపాయి లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాలేదు.. చివరికి బాధతో, ఆవేదనతో రోడ్డుపై బైఠాయించాల్సి వచ్చింది అన్నారు.

**బూడిది బాలప్ప, వృద్ధుడు, ధన్వాడ**

# స్వచ్ఛభారత్ నిధులు పక్కదారి

- కమిషనర్ ఆదేశాలు భేఖాతార్...
- పంచాయతీ కార్యదర్శుల చేతివాటం..
- మండల అధికారుల అండదండలపై అనుమానం



ఎంపీడీఓ కార్యాలయం

**వంగూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ) కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేటాయించిన నిధుల్లో మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి అధికారులు తుంగలో తొక్కుతున్నారనేదానికి ఆదర్శంగా వంగూరు మండలం పంచాయతీ కార్యదర్శుల నిర్వాహకం కనిపిస్తుంది. గ్రామ పంచాయతీల వద్ద ఉన్న ఎస్ఎస్‌బిఎం(జి) విడబ్ల్యూ ఎస్‌సి ఖాతాలో మిగిలిపోయిన అదనపు నిధులను తక్షణమే ప్రభుత్వం మెయిన్ అకౌంట్‌కు బదిలీ చేయాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ 29 మార్చ్ 2025న స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వంగూరు మండలంలోని పలు గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కమిషనర్ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఆ నిధులను ప్రభుత్వ ఖాతాకు కూడా నిధుల మళ్లింపు ప్రక్రియ జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ నిధులు నేటికీ ఇతర ఖాతాల్లోకి జమవుతున్నాయంటే మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థమవుతుందో సాధారణంగా పంచాయతీనిధుల లావాదేవీలపై మండల అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత మండలం కావడంతో ఇక్కడ పర్యవేక్షణ మరింత కఠినంగా ఉండాలి కానీ కమిషనర్ ఆదేశాలను ధిక్కరించి నిధులు పక్కదారి పడుతున్న మండల అధికారులు స్పందించకపోవడం చూస్తే ఆ అధికారుల హస్తం ఉందని అనుమానాలు గ్రామాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారుల కళ్ళు కప్పి ఇంత సాహసం చేయడం వెనుక మండల స్థాయి కీలక అధికారుల సహకారం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. ముఖ్యమంత్రి సొంత మండలంలోని ఇలాంటి పరిస్థితులు కొనసాగుతుంటే ఇతర ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన పంచాయతీ కార్యదర్శులతో పాటు దీనికి సహకరించిన మండల అధికారులపై జిల్లాస్థాయి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మళ్లించిన ప్రజాధనాన్ని తిరిగి ప్రభుత్వ ఖాతాకు చేర్చాలని కోరుతున్నారు.


కమిషనర్ జారీ చేసిన జీవో కాపీ

**నా దృష్టికి రాలేదు..** స్వచ్ఛభారత్ నిధులు పక్కదారి పట్టినట్లు నా దృష్టికి రాలేదని ఎంపీడీఓ బ్రహ్మాచారి పేర్కొన్నారు. గత సంవత్సరం కమిషనర్ ఆదేశాలు జారీ చేసింది అనేది వాస్తవమని, మిగిలిన డబ్బులు ప్రభుత్వ ఖాతాకి పంపించాలని కార్యదర్శులకు చెప్పానని, పంపించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని తెలిపారు.

**బ్రహ్మాచారి ,ఎంపీడీఓ**

# పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు

## అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్


వెబ్‌క్స్ సమావేశంలో అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 ,ప్రభాతవార్త :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశం చారు. మంగళవారం కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లాలో ఇంధన లభ్యతపై తహసిల్దార్లతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెబ్ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు , ఇంధన అవుట్ లెట్ డీలర్లు, ఎస్ఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యం గా వ్యవసాయ అవసరాలు, రవాణా, అత్యవసర సేవలకు ఇంధన కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచిం చారు. అలాగే పెట్రోల్ బంకుల వద్ద తగినంత నిల్వలు ఉండేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, రోజువారీ విక్రయాలు, నిల్వలపై సమగ్రంగా పరిశీలించాలని చెప్పారు. ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించే చర్యలను తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అనవసరంగా వాహనాలు వచ్చి ఇంధనాన్ని వినియోగించకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో అపోహలు తొలగించే విధంగా మీడియా ద్వారా సరైన సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇంధన సరఫరా సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ కోరారు.

# ఖాజీపూర్ శివారులో వ్యక్తి దారుణ హత్య

**మద్దూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామ శివారులో అహ్మద్ (40) అనే వ్యక్తి దారుణంగా హత్యకు గురైన ఘటన మంగళవారం స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తుల వివరాల ప్రకారం, అహ్మద్ తన పొలం వద్ద కోళ్ల ఫారం నిర్మాణ పనులు చేపట్టగా, రాత్రివేళల్లో అక్కడే నిద్రించడానికి వెళ్లేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం అతను పొలం వద్ద రక్తపు మడుగులో మృతదేహంగా కనిపించడంతో సమీప రైతులు గుర్తించి గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. కోస్గి సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం, గుర్తుతెలియని వ్యక్తులు అహ్మద్‌పై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడి భార్య సహేబి బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అహ్మద్‌కు భార్యతో పాటు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


హత్యకు గురైన వ్యక్తి

## భూసేకరణ పూర్తి చేయాలి

**లైనింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి**

**కలెక్టర్ కుష్బూ గుప్తాతో కలిసి రైల్వే పనులపై సమీక్ష**


అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** భూసేకరణ వేగవంతం చేసి లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపి డికె అరుణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రైల్వే శాఖ ద్వారా చేపట్టిన పనులు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, జిల్లాకలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి రైల్వే అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. మహబూబ్‌నగర్- ధోన్ రైల్వే మార్గం డబ్లింగ్ పనులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియపై చర్చించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో టీడీ గుట్ట వద్ద నూతనంగా మంజూరు చేసిన పనులు త్వరగా మొదలు పెట్టాలని అన్నారు. రైల్వే ద్వారా చేపట్టిన అండర్ పాస్ లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి హరిప్రియా, ఆర్డీవో నవీన్, రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**నవాబుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నవాబుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాలపై నవాబుపేట పోలీస్ అధికారులు మంగళవారం కొల్లూరు గ్రామంలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సదస్సులలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నుంచి ఎలా దూరంగా ఉండాలో అనే వివరాలను తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ఏఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ చెడు వ్యసనాలపై యువత చిన్న వయస్సులో చెడు వ్యసనాలకు బానిసలు అయితే కుటుంబము, జీవితం నాశనం అవుతుందని ఆమె అన్నారు. గంజాయి, డ్రగ్స్ రూపుమాపాలంటే కేవలం పోలీస్ బాధ్యతనే కాదు సమాజం బాధ్యత కూడా ఉండాలని అన్నారు. యువత ఎవరైనా డ్రగ్స్ గంజాయి వాడుతునట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జనార్ధన్, నాయకులు, గ్రామస్తులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

## దేవాలయానికి ఐదు లక్షలు అందజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివాలయ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.5 లక్షల విరాళాన్ని ఆలయ నిర్వహకులకు అందించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని నాణ్యతగా త్వరితగతిన నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు గోలి గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్, రామచంద్రయ్యగౌడ్ తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సమర్ధంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

లబ్ది చేకూరేలా సమావేశంలో చర్చించి సంబంధిత శాఖల ద్వారా పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాలు,కార్యక్రమాల అమలులో లోపాలు ఉంటే సవరించుకొని ఎవరికి చేరాలో వారికి లబ్ధి జరిగినప్పుడు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సమావేశం లో గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారు. అనంతరం వ్యవసాయశాఖ,ఉద్యాన శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మైనింగ్ శాఖ,ఆర్‌బి, పంచాయతీ రాజ్,మున్సిపాలిటీ లు,విద్య,సంక్షేమం మౌలిక వసతులు, సదుపాయాల సంస్థ,మహిళా శిశు సంక్షేమం,వైద్యం, గృహ నిర్మాణ,చేనేత జౌళి శాఖ, మైనార్టీ,సాంఘిక సంక్షేమం,మత్స్య శాఖ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు సమీక్షించారు. తొలుత వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు 2కోట్ల 40 లక్షలు నిధులు కేటాయించగా, ఒక కోటి89లక్షలు నిధులు విడుదల అయ్యాయని,ఇందులో ఒక కోటి 35లక్షలు ఖర్చు చేసి గ్రూప్‌లుగా, వ్యక్తిగతంగా వ్యవసాయ పనిముట్లు రెంట్ గా కస్టమ్ హైరింగ్ కేంద్రాల ద్వారా అందచేశామని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఎంపీ.డి.కె అరుణ స్పందిస్తూవ్యవసాయ యాంత్రీకరణ పథకం లో వచ్చిన దరఖాస్తులు నుండి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పెద్ద రైతులకు కాకుండా చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. వ్యవసాయ పరికరాలు ఏజెన్సీ దగ్గర కాకుండా తక్కువ రేటుకు దొరుకుతుందని,లబ్ధిదారులకు పనిముట్లుతక్కువ ధరకు కొనుక్కునే అవకాశంకల్పించాలని కోరారు. యూరియా, ఎరువులు తగ్గించిసహజ వ్యవసాయం ప్రోత్సహించేందుకు నేషనల్ మిషన్ మిషన్ ఫర్ నేషనల్ ఫార్మింగ్ కింద 20 క్లస్టర్ లలో 2500 ఎకరాలు క్లస్టర్ కు 125 ఎకరాల్లో 2500 మంది రైతులు ఈ సంవత్సరం సహజ వ్యవసాయం ద్వారా వరి,మొక్క జొన్న,కూరగాయలు రైతులు పండిస్తున్నట్లు తెలిపారు. 3 సం.ల పాటు పథకం అమలు అవుతుందని అన్నారు. కృషి సఖి లను క్లస్టర్‌కు 2 గురు నియమించి రైతులకు శిక్షణ నిచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. సాయిల్ హెల్త్ కార్డులు శాంపిల్స్ తీసి రైతులకు కార్డులు పంపిణీచేస్తున్నట్లు వివరించారు. పిఎం సమ్మాన్ నిధి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో మిగిలిన రైతుల వివరాలు సేకరించి ప్రతిపాదనలు పంపాలని ఎంపి సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు వివరాలు గురించి చేవెళ్లఎం.పి.కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 1500 ఎకరాల్లో ఆయిల్ ఫాం లక్ష్యం నిర్ణయించినట్లు ఇందులో 345 ఎకరాలు సాగులక్ష్యం సాధించినట్లు తెలిపారు.వీరికి ప్రతి సంవత్సరం రూ.4000లు సబ్సిడీ 4 సంవత్సరాలు పాటు మొక్కలు నిర్వహణకు అంద చేస్తున్నట్లు తెలిపారు. గండీడ్,ముహమ్మదా బాద్ మండలంలో నీటి



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

సమస్య లేదని,ఆయిల్ ఫాం సాగుపై ఆదర్శ రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎం.పి.విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా ఉద్యాన అధికారికి సూచించారు. కూరగాయలు ఎక్కువగా సాగు చేసే రైతులు కూరగాయలు నిల్వ చేసుకుని మార్కెట్ చేసుకునే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఉద్యాన అధికారి వేణు గోపాల్ ను ఎంపి డికె అరుణ సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కమ్యూనిటీ డ్రైనేజ్ ఎండ్ పాయింట్ లో సోక్ పిట్స్ 353మంజూరు చేయగా 17 మాత్రమే పూర్తి చేసినట్లు డిఆర్‌డిఓ వివరించారు.కమ్యూనిటీసోక్‌పిట్స్ వెంటనే పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని, భవనాలు లేక బయట కూర్చుంటున్నారని,అంగన్వాడి భవనాలు నిర్మాణంలో ఉన్నవి త్వరగా పూర్తి చేయాలని,తర్వాత విఓ భవనాలు నిర్మాణం పూర్తి చేయాలని ఎం.పి. డి.కె. అరుణ ఆదేశించారు. సెర్ప్ ద్వారా జిల్లాలో పెండింగ్ పింఛను లు గురించి ఎంపి డికె అరుణ ప్రస్తావించారు. ప్రతి నెల యుడిఐడి క్యాంపులు నిర్వహించి సర్టిఫికెట్‌లు మంజూరు చేసి వితంతువులు పెన్షన్ రాకుండా తిరుగుతున్నారని, పరిశీలించాలని ఎంపి డికె అరుణ సూచించారు. మైనింగ్ గురించి సమీక్షిస్తూ అక్రమ ఇసుక రవాణా గురించి ఎంపిలు అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. గండీడ్ మండలం సల్కార్ పేట అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ,అక్రమ మైనింగ్ వలన వేరే నేరాలు పెరుగుతున్నాయని, గ్రామంలో కొట్లాటలు జరుగుతున్నాయని, వెంటనే క్షేత్ర స్థాయిలో మైనింగ్ అధికారులు పర్యటించి వెంటనే నిలుపుదల చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నిరోధానికి పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్.హెచ్ ద్వారా చేపట్టిన భారత్ మాల మహబూబ్ నగర్ మునిసిపాలిటి పరిధిలో అలైన్ మెంట్ మార్చడంతో స్థానికులు వ్యతిరేకిస్తున్నారని, అలైన్మెంట్ రెవెన్యూ, ఎన్ హెచ్ అధికారులు సర్వే చేసి ఇబ్బంది లేకుండా చూడాలని ఎం.పి.జిల్లా కలెక్టర్ కు సూచించారు.మున్సిపాలిటీలలో అమృత్ కింద చేపట్టిన పనులు,15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులను మున్సిపాలిటీ ల వారిగా సమీక్షించి,పనులు గురించి స్థానిక ఎం.పి.తనకు సమాచారం అందించాలని,15 వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన మిగిలిననిధులతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో చిక్కుడు చెరువులో వర్షాకాలం లో వర్షపు నీరు చేరి ఇళ్లలోకి వస్తుందని,పబ్లిక్ హెల్త్ శాఖ చేపట్టి వెనుక,ముందు వదిలి వేసిందని ,క్లీన్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు. సూచించారు నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ మిగిలిన 300మీటర్ల పూడిక తీస్తామని వివరించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ఉపాధి హామీ నిధులు, పిఎంజిఎస్‌వైకింద,ఎంపిలాడ్స్ నిధులతో చేపట్టిన పనులు సమీక్షించారు. పనులు శంకుస్థాపన,ప్రారంభం చేసేప్పుడు ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపి డికె అరుణ సమావేశం లో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పంచాయతీ రాజ్ శాఖ ప్రారంభించే పనులలో ప్రోటోకాల్ పాటించాలని ,కింది స్థాయిలో డిఈ లకు ఆదేశాలు ఇవ్వాలని ఈ.ఈ పంచాయతీ రాజ్ ను ఆదేశించారు. ఆర్ బి శాఖ ద్వారా పిస్తా హౌస్ నుండి పాలకొండకు వెళ్ళే దారిలో ఫ్రెష్ మీట్ వద్ద డివైడర్ తొలగించారని,దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఆర్‌బి ఈఈ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఎంపి ఆదేశించారు. గృహ నిర్మాణం కింద ఇందిరమ్మ ఇండ్లను సమీక్షించారు.పేదలకు,ఇంటి స్థలం ఉండి,ఇల్లు లేని వారు,ప్రజావాణి లో దరఖాస్తు చేసుకున్న వారు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎంపి సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి జిల్లాలో పెండింగ్ లో ఉన్న వాటిని లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. తహిల్దార్లకు లేఖ రాసినట్లు,త్వరలో కేటాయింపు జరుపుతామని అన్నారు. పి.ఎం.చేనేత ముద్ర యోజన పథకం ద్వారా కొత్త వారికి ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. మైనార్టీ శాఖ ద్వారా ఓవర్సీస్ పథకం ద్వారా విదేశాలకు వెళ్లిన వారి వివరాలు,ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు పూర్తి వివరాలు అందించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి ఎం.పి.సూచించారు. పిఎం శ్రీ కింద చేపట్టిన పనులు సమీక్షించి పెండింగ్ వాటిని పూర్తి చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ దిశ సమావేశంలో శాఖల వారీగా సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు ఆయా శాఖలు చేపట్టే పనులు ప్రారంభించినప్పుడు ప్రోటోకాల్ తప్పక పాటించాలని ఆదేశించారు.



నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

## మే నెలాఖరు నాటికి కలెక్టరేట్ నిర్మాణం పూర్తి చేయాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**

**నారాయణపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ (ఐడీఓసీ) భవన పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేసి జూన్ 2న ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నిర్మాణంలో ఉన్న భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ మీటింగ్ హాల్ వివిధ సెక్షన్ గదుల్లో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. మిగిలిన పనులన్నీ వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేయాలని సూచించగా ఆర్అండ్‌బి అధికారులు జూన్ 2 నాటికి పనులు పూర్తవడం సాధ్యం కాదని, జూలై నెలలో పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, మ్యాన్‌పవర్ పెంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనైనా మే నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి మంజూరైన నిధులు సరిపోవడం లేదని అధికారులు పేర్కొనగా అదనపు నిధుల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించే ప్రయత్నం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా భవనానికి అవసరమైన ఫర్నిచర్ టెండర్ల వివరాలు తెలుసుకుని, మిగిలిన ఫర్నిచర్‌ను త్వరగా సమకూర్చాలని ఆదేశించారు. భవన ఆవరణలో గ్రీనరీ, వాహనాల పార్కింగ్, అంతర్గత రహదారుల నిర్మాణంపై కూడా అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీ ఎస్‌ఈ వెంకట రమణ, డీఈ రాములు, ఏఈలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## అసామాన్యుడు



(మొదటి పేజీ తరువాయి)

**క్యాంపు ఆఫీస్ లోనే బస..**

శాసనసభ్యులకు అధికార నివాసంగా గత ప్రభుత్వం క్యాంపు కార్యాలయాలను నిర్మించింది. అయితే గత ప్రభుత్వంలో వాటి వినియోగం అంతంత మాత్రమే. ఎమ్మెల్యేలను ప్రజలకు చేరువ చేస్తూ తమ సమస్యలు నేరుగా ఎమ్మెల్యేకు చెప్పుకోవడం నికి క్యాంపు కార్యాలయాన్ని నేడు సామాన్యులు ఒక దేవాలయం గా భావిస్తున్నారు. మహబూబ్నగర్ శాసనసభ్యుడుగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలిచినా నాటి నుంచి తన కార్యకలాపాలన్నీ క్యాంప్ కార్యాలయం వేదికగానే నిర్వహిస్తూ వస్తున్నారు. రాత్రిళ్ళు కూడా అక్కడే బసచేస్తున్నారు. మహబూబ్నగర్ క్యాంపు కార్యాలయం వద్ద నిత్యం పండుగ వాతావరణం చోటు చేసుకుంటుంది. ర్యాంకులు, స్కాలర్షిప్లు పొందిన విద్యార్థులు, సమస్యలు చెప్పుకునే సామాన్యులతో పాటు అన్ని విభాగాల అధికార యంత్రాంగంతో నిత్యం సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ సందడిగా ఉంటుంది. పట్టణంలో సొంత ఇల్లు కూడా లేదు.. సాధారణ కారుతో జీవితాన్ని గడుపుతూ మహబూబ్నగర్ లో నెంబర్ వన్ గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు.

**జర్నలిస్టు సంక్షేమానికి రెండో అడుగు..**

జర్నలిస్టు వృత్తి అనేది కత్తి మీద సాము లాంటిది. సమయంతో సంబంధం లేకుండా పరుగులు పెట్టే పరిస్థితుల్లో ఏదైనా జరగరాని ఆపద సంభవిస్తే అయ్యో అనే వాళ్ళు తప్ప ఆదుకునే చేతులు అందరికీరావు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుల పరిస్థితులను, తాను ప్రత్యక్ష రాజకీయంలోనూ వారి సాధక బాధకాలను దగ్గరుండి చూసి తన వంతుగా, సొంతంగా ఎంతో కొంత మేలు తలపెట్టాలని సదుద్దేశంతో శ్రీకారం చుట్టిన అద్భుత కార్యక్రమం ప్రతినెలా తన జీతం నుంచి రూపాయలు లక్ష జర్నలిస్టుల సంక్షేమానికి అందజేస్తానని





ప్రకటించిన ఏకైక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఇటు రాష్ట్రంలోనే కాదు బహుశా దేశంలోనూ ఇలాంటి సందర్భం ఎక్కడ రాలేకపోవచ్చు అని సీనియర్ జర్నలిస్టులు ఆయన నిర్ణయాన్ని హర్షిస్తూ కొనియాడుతున్నారు. సోమవారం మహబూబ్నగర్ క్యాంపు కార్యాలయం వేదికగా రెండో నెల రూపాయలు లక్ష చెక్కును విప్ యెన్నం సంక్షేమ సంఘం సభ్యులకు అందజేశారు.

**యెన్నం హెల్త్ కిట్..**

ప్రభుత్వ విప్ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మరో అద్భుతమైన వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లి బిడ్డ క్షేమమే ధ్యేయంగా తన సొంత నిధులతో ఖీయెన్నం హెల్త్ కిట్‌ఖీ పేరుతో ప్రభుత్వ దవాఖానాలో ప్రసవం పొందినమహిళలకు అందజేయనున్నారు. ఇందులో అప్పుడే పుట్టిన నవజాత శిశువు కావాల్సిన బేబీ ఆయిల్,బేబీ పౌడర్, దోమతెర లాంటి వస్తువులను కలిపి కిట్ రూపంలో అందజేస్తున్నారు. యెన్నం నిర్ణయాన్ని మహిళా లోకం హర్షిస్తున్నది.

## ఇంటి భద్రత - పిల్లల సురక్ష

- వేసవి సెలవుల్లో అప్రమత్తంగా ఉండండి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్‌నగర్ క్రైమ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** చోరీలు, పిల్లలు వేసవిలో ప్రమాదకరమైన ప్రాంతాల లో ఈత అలవాటు పై ప్రజలకు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి కీలక సూచనలు చేశారు. వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలకు లేదా విహార యాత్రలకు వెళ్తున్న సందర్భంలో, అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో ప్రజలను అప్రమత్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో చాలామంది కుటుంబాలతో కలిసి బయటకు వెళ్తుండగా, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇంటికి తాళం వేసి వెళ్లే వారు నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.అదే విధంగా ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని మొబైల్ ఫోన్లకు అనుసంధానం చేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంచవచ్చని తెలిపారు. నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువు లకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, ఇంటి వద్ద అప్పుడప్పుడు చూడమని అభ్యర్థించడం మంచిదని పేర్కొన్నారు. అనుమా నాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినపుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. పిల్లలు సరదా కోసం చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లి ఈత కొట్టే ప్రమాదకర అలవాటు ఉన్నందున, తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,తెలియని లోతైన నీటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలను ఒంటరిగా నీటి వనరులవద్దకు పంపకూడదని, ఎల్లప్పుడూ పెద్దల పర్యవేక్షణలోనే ఉండేలా చూడాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీస్‌శాఖ ఎప్పటికప్పుడుఅప్రమత్తంగా ఉంటుందని, అయినప్ప టికీ ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి పై సూచనలు పాటిస్తే చోరీలు, ప్రమాదాలను నివారించవచ్చని ఎస్పీ డి.జానకి పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ప్రస్థానం ముగిసింది

- వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా ప్రచారంలో బిజీ
- కెసిఆర్ కేవలం అధికారం కోసమే బయటకు..
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ రాజకీయ పార్టీకి 25 సంవత్సరాల ప్రస్థానం పూర్తైందని, వాడవాడల సంబరాలు జరుపు కోవాల్సింది పోయి, కేవలం పార్టీ కార్యాలయంలో తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహించారని ప్రభుత్వ విప్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ లోని సీఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియాలో కాలక్షేపం చేస్తున్నారని, 25 ఏళ్ల తర్వాత టీఆర్ఎస్ పార్టీ నిర్వీర్యంగా మారిందన్నారు. కవిత లేవనెత్తిన ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పలేదన్నారు. కేసీఆర్ ఇప్పుడు బయటకువచ్చి వ్యవస్థ నిర్వీర్యమైందని మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. ధరణి పోర్టల్ వల్ల లక్షలాది రైతులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, పోలీసులను పార్టీ కార్యకర్తలలా ఉపయోగించి ప్రజలపై నిఘా పెట్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు సమయానికి జీతాలు పడలేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా లక్షల కోట్ల ప్రజాధనం వృథా చేశారన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను మా ప్రభుత్వం తక్కువ సమయంలో పరిష్కరించిందని, గతంలో 57రోజుల సమ్మె,30 మంది కార్మికుల ప్రాణనష్టం జరిగిందన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. మీ పాలనలో రుణమాఫీ విడతల వారీగా ఇచ్చారని, మా ప్రభుత్వం 2 సంవత్సరాల్లోనే 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేసిందిరైతు భరోసా, బోనస్ అందించామని, అన్ని వర్గాల సంక్షేమం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే బయటకు వస్తారని, ప్రజల కోసం రావడం లేదని విమర్శించారు. బీజేపీ - బీఆర్ఎస్ కూటమి రూపుదిద్దుకుంటోందని, కాళేశ్వరం అంశంపై కేంద్రం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఒకవైపు బీజేపీ - బీఆర్ఎస్ కూటమి ఉందని, మరోవైపు ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు.




మాట్లాడుతున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## మీ భద్రత..మా బాధ్యత

**ఎస్పీ జానకి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళలు, పిల్లల భద్రతపై అవేర్నెస్**






అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళలు, పిల్లల భద్రత, అలాగే మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల భాగంగా డిఎస్‌పి వెంకటేశ్వర్లు జేపిఎన్సీ ఈ కళాశాలలో, మహబూబ్‌నగర్ వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ అప్పయ్య ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ అక్షర జూనియర్ కళాశాలలో, మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి, బాలానగర్ ఎస్సై లెనిన్ తదితరులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులు, మహిళలు ప్రజలకు అవగాహనకల్పించారు.ఈ సందర్భంగాడి. ఎస్.పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళలు, బాలల భద్రత సమాజంలో అత్యంతప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. చిన్నా రులు తమపై జరిగే మంచిచెడు స్పర్శ (గుడ్ టచ్ - బాడ్ టచ్ ) గురించి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అనుమా నాస్పద పరిస్థితులు ఎదురైన వెంటనే తల్లిదండ్రు లు లేదా గురువులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండి, ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి్తారి భద్రతకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం మత్తు పదా ర్థాల గురించి మాట్లాడుతూ వాటి వాడకం యువత భవిష్య త్తునునాశనం చేస్తుందని, ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా మరియు సామాజికంగా తీవ్ర నష్టాలను కలిగిస్తుందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి అలవాట్లు అలవరచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేష్, మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి, బాలానగర్ ఎస్సై లేని, భరోసా డబ్ల్యూఎస్ఐ అరుణ, భరోసా సిబ్బంది, ఇతర పోలీసులు పాల్గొన్నారు.

## క్రికెట్ అండర్ 17 బాలుర పోటీల్లో ప్రీ ఫైనల్‌కు జట్లు

**హోరాహోరీగా సాగుతున్న పోరు**




బీహార్‌పై విజయం సాధించిన తెలంగాణ జట్టు. వరుస విజయాలను సాధిస్తున్న తెలంగాణ జట్టును అభినందించిన తెలంగాణ పిడి మరియు పిఈటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుమర్ల నిరంజన్

**జడ్చర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అండర్ 17 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా హోరాహోరీగా కొనసాగుతున్నాయి.స్వామి నారాయణ గురుకుల్ పాఠశాలలో సిపిఎస్సి వర్సెస్ ఎన్వీఎస్‌లో టాస్ సీబీఎస్ఈ గెలుపొందగా బ్యాటింగును ఎంచుకొని 15 ఓవర్లకు గాను నాలుగు వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేశారు. రుద్రాన్స్ 25 బంతుల్లో 44 పరుగులు చేయగా విరాట్ ఒక వికెట్ తీసుకున్నారు. ఎన్వీఎస్ 15 ఓవర్లకు గాను తొమ్మిది వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో సూపర్ ఓవర్లో సిబిఎస్సి జట్టు విజేతగా నిలిచింది. సమర్థ పాఠశాలలో ఒడిస్సా వర్సెస్ డిఏవి సిఎంసి మధ్య జరుగుతున్న పోటీలో టాస్ ఒడిశా గెలుచుకోగా బ్యాటింగును ఎంచుకొని 70 పరుగులకు ఆలౌట్ అయ్యారు. డిఏవి 13 ఊర్లలో 71 పరుగులు చేసి విజేతగా నిలిచారు. జడ్చర్ల మినీ స్టేడియంలో కేరళ వర్సెస్ రాజస్థాన్ మధ్య జరిగిన పోటీలో కేరళటాస్ గెలిచి బ్యాటింగును ఎంచుకోగా 15 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. 143 పరుగుల టార్గెట్‌తోబరిలోకి దిగిన రాజస్థాన్ చెట్టు 121 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కేరళ జట్టు 21 పరుగులతో విజేతగా నిలిచింది. బిఎస్సార్ గ్రౌండ్ మహ బూబ్‌నగర్లో ఉత్తరప్రదేశ్ వర్సెస్ ఝార్ఖండ్ మధ్య పోటీ జరగగా జార్ఖండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచు కొని మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు కోల్పోయి 15 ఓవర్లలో 96 పరుగులు చేసింది. ఉత్తరప్రదేశ్ జట్టు 97 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగి 12.3 ఓవర్లలోలక్ష్యాన్ని ఛేదించి ఏడు వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. జనసేనలో జరుగుతున్న 69వజాతీయస్థాయి పాఠశాలల క్రీడలఅండర్ 17 బాయ్స్ క్రికెట్‌లో ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు తెలంగాణ రాజస్థాన్ కేరళ ఢిల్లీ తమిళనాడు ఉత్తర ప్రదేశ్, ఐపిఎస్సీ హర్యానా రాష్ట్రాల జట్లు నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## రూ.200 కోట్లు విడుదల చేయండి

- ఉదండాపూర్ భూనిర్వాసితుల పరిహారం విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- ఎస్‌డిఎఫ్, ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని అభ్యర్థన

**జడ్చర్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఉదండాపూర్ భూనిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రకటించిన మొత్తం రూ.350 కోట్ల పరిహారంలో భాగంగా గత నెలలో రూ.150 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మిగిలిన రూ.200 కోట్లను తక్షణం విడుదల చేయాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను సచివాలయంలో కలిసి కోరారు.అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే ఎస్‌డిఎఫ్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా వెంటనే మంజూరు చేయాలని మంత్రిని అభ్యర్థించారు. దీనిపై మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి